


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శుక్రవారం 03, జులై 2026 | సంపుటి :1 సంచిక : 182 | పేజీలు : 8 , వెల.2.00



### మూడో విడత రైతు

## భరోసా నిధులు విడుదల

తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరోసారి శుభవార్త చెప్పింది. రైతు భరోసా పథకం కింద మూడో విడత నిధులను విడుదల చేసింది. 3 నుంచి 4 ఎకరాల భూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ.1,330 కోట్లను జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.



2 లో..

### తాను చేసిన వ్యాఖ్యలకు

# కట్టుబడి ఉన్నా



బిఆర్ఎస్ చేసిన అప్పులపై చర్చకు సిద్ధమే

చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నాం

ఇంత జరుగుతన్నా కెసిఆర్ ఎందుకు మాట్లాడరు

మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం రూ.7.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74వేల కోట్ల అప్పు చేసిందన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా. తాము అప్పులు చేయలేదని కేసీఆర్ చెప్పాలి. నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారు. అది నిజమా కాదా చెప్పాలన్నారు. ఇలా అప్పులు చేసి, ఎలా తీరుస్తారో ఎందుకు చెప్పలేద న్నారు. ఆ అప్పులను రైతుల నుంచి వసూలు చేస్తారా? ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా?మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. నా వద్ద ఉన్న రికార్డులు, కాగితాలు ఇస్తా.. చర్చకు రావాలి. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులను కేసీఆర్ స్వయంగా మీడియాకు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నామని జూపల్లి అన్నారు. మరోవైపు అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి జూపల్లి ఎందుకు రాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన కోసం కేటీఆర్ వేచి చూస్తున్నారని అన్నారు. చర్చకు సవాల్ విసిరిన మంత్రులు తోక ముడిచి పారిపోయారని విమర్శించారు.



### స్పీడ్‌పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా..

## నెలకు లక్షల్లో ఆదాయం



దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. ఎ– ఖీుర్ అధికారులు, గుడిమల్కపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

2



దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు

వార్త 2లో

### చేతకాని వాళ్లు ఎందుకు

## సవాల్ విసరాలి..



2

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్యాలతో ప్రజలను మబ్బే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ఈరోజు (గురువారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎద్దేవా చేశారు.

### ఆధారాలతో రండి

## మేము చర్చకు సిద్ధం..



2

## వారెవ్వా... మీ డ్రామాలు బిగ్‌బాస్ షోను తలపిస్తున్నాయి..

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సెటైర్లు గుప్పించారు. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రావాలని సవాల్ విసిరారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం..**

‘వారెవ్వా... మీ డ్రామాలు బిగ్‌బాస్ షోను తలపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే.

2



2



## హైదరాబాద్ బోడుప్పల్‌లో భూ పోరాటం.. కవిత అరెస్ట్

### తెలంగాణ భవన్

## వద్ద హైడ్రామా.. హరీశ్ రావు అరెస్ట్

2 లో..



# మూడో విడత రైతు భరోసా నిధులు విడుదల

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరోసారి శుభవార్త చెప్పింది. రైతు భరోసా పథకం కింద మూడో విడత నిధులను విడుదల చేసింది. 3 నుంచి 4 ఎకరాల భూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ.1,330 కోట్లను జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ విడతలో 6.39 లక్షల మంది రైతులు లబ్ధి పొందగా, ఇప్పటివరకు మొత్తం 61.35 లక్షల మంది రైతులకు రూ.5,402.37 కోట్ల రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం అందించినట్లు మంత్రి తెలిపారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, సాగు ఖర్చులను తగ్గించడం, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే రైతు భరోసా పథకం ప్రధాన ఉద్దేశమని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతోందని మంత్రి తుమ్మల అన్నారు.

# స్పీడ్‌పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా.. నెలకు లక్షల్లో ఆదాయం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. ఎ-ఖ్ఖీర్ అధికారులు, గుడిమల్కాపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్‌లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. స్పీడ్ పోస్ట్, కొరియర్ సేవల ద్వారా 21 రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు సహా పలు నగరాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు. పార్సిళ్లలో మందులు ఉన్నట్లు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి పోస్టల్ అధికారులను మోసగిస్తున్నారని.. ఇస్రీ బజార్, ఫుస్రో పోస్టాఫీసుల నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లు బుక్ చేసినట్లు గుర్తించామన్నారు. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ఆర్డర్లు తీసుకుని ఖూ× ద్వారా నగదు లావాదేవీలు జరిగేవన్నారు. రోజుకు 80 -100 ఆర్డర్లు వస్తుండగా.. అందులో 8 నుంచి 10 వరకు స్పీడ్ పోస్ట్ పార్సిళ్ల ద్వారా గంజాయి పంపిణీ చేస్తున్నారన్నారు. ఒక్కో పార్సిల్‌లో 50 - 250 గ్రాముల గంజాయి ఉంచుతూ డెలివరీ చేస్తున్నారని.. ఒక్కో ప్యాకెట్ రూ.1,500 నుంచి రూ.8,000 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు రూ.1 లక్ష ఆదాయం లభించగా.. నెలకు రూ.30 నుంచి రూ.35 లక్షలు, ఏడాదికి రూ.4 నుంచి రూ.5 కోట్ల టర్నోవర్ ఉందన్నారు. సరఫరాదారులు, కస్టమర్స్ మధ్య కోడ్స్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ జరుగుతుందని తెలిపారు. వాట్సాప్‌లో వివిధ కోడ్స్ ద్వారా కస్టమర్స్ గంజాయి ఆర్డర్ చేస్తున్నారని అన్నారు.వచ్చిన డబ్బుతో నిందితులు బంగారం, లగ్జరీ వాహనాలు కొనుగోలు చేశారని సీపీ వెల్లడించారు. నిందితులు పలు బ్యాంక్ ఖాతాలు, ๅాష్ట్రశీఅవూవ ఖూ× ఐడీలతో మనీలాండరింగ్ చేసినట్లు గుర్తించామన్నారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్సిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. పోస్టల్ పార్సిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని కేంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ నగర్, గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్సిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని.. హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్శిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్సిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తానన్నారు. అనుమానాస్పద పార్సిళ్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (ఎ-చీజుఔ) పోలీసులు ఛేదించారు. వైద్య సామగ్రి, మెడిసిన్ రవాణా పేరుతో గుట్టుచప్పుడు కాకుండా పక్కదారి పట్టిస్తున్న ఒక పెద్ద ముఠా ఉనికిని పోలీసులు గుర్తించారు. ఈ ముఠా జార్ఖండ్ కేంద్రంగా పనిచేస్తూ దేశంలోని వివిధ ప్రాంతాలకు గంజాయిని చేరవేస్తున్నట్లు విచారణలో తేలింది.ఈ నెట్‌వర్క్‌పై నిఘా పెట్టిన హెచ్-న్యూ పోలీసులు.. జార్ఖండ్‌కు చెందిన ప్రధాన నిందితుడు రాహుల్‌ను అరెస్టు చేశారు. నిందితులు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు మెడిసిన్ బాక్సుల పేరుతో కొరియర్, ఇతర రవాణా మార్గాల ద్వారా గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ ముఠా కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని పలు ఇతర రాష్ట్రాల్లో విస్తృతంగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడి అరెస్ట్‌తో ఈ అంతరాష్ట్ర ముఠాకు సంబంధించిన మరికొంత మంది కీలక సభ్యుల వివరాలను రాబట్టేందుకు పోలీసులు విచారణను మరింత వేగవంతం చేశారు.

# చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలి..

రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్యాలతో ప్రజలను మభ్యే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ఈరోజు (గురువారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు.

హరీశ్‌రావును ఎందుకు అరెస్ట్ చేశారు..

పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలి..? అని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# 'మీ అవినీతిని మాకు అంటించాలని చూస్తున్నారా'..

టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి

మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు.

'గన్‌పార్క్ దగ్గర మా మంత్రులు గంట సేపు వేచి చూశారు

మీరు తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్ పేర్లతో

టైమ్ పాస్ చేశారు

మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా



రాదు'

బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 'గన్‌పార్క్ దగ్గర మా మంత్రులు గంట సేపు వేచి చూశారు. మీరు తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్ పేర్లతో టైమ్ పాస్ చేశారు. మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు. మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు' అంటూ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ అహంకారం, దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ నేతల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణను ఎలా కొల్లగొట్టారో అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి వివరించారని తెలిపారు. ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు రావాలని మతిభ్రమించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఐదేళ్లకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం.. మంత్రి పొన్నం సవాల్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) గన్‌పార్క్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని.. కానీ రాజ్యాంగంలో ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు.

అవినీతిని నిరూపిస్తే రాజీనామా చేస్తాం..

'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా?. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా..? రూ.5వేల కోట్లా..?. బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే.. ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం. మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆర్ఎస్పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# వారెవ్వా... మీ డ్రామాలు బిగ్‌బాస్ షోను తలపిస్తున్నాయి..

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ సెటైర్లు


హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సెటైర్లు గుప్పించారు. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రావాలని సవాల్ విసిరారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం..

'వారెవ్వా... మీ డ్రామాలు బిగ్‌బాస్ షోను తలపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే. అయినా.... తెలంగాణ ప్రజలేమైనా అమాయకులు అనుకుంటున్నారా..?. మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు' అని బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల తీరును బండి సంజయ్ ఎండగట్టారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన వైఫల్యాలపై చర్చకు రావాలి..



కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలోని అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రావాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో డేట్, టైం, వేదిక ఫిక్స్ చేస్తామని అన్నారు. ప్రజల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు సిద్ధమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చించడానికి రావాలని ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఇలానే డ్రామాలు ఆడితే జనం ఛీ కొట్టడం ఖాయమని ఎద్దేవా చేశారు. ఈ రాజకీయ బిగ్‌బాస్ షోలో.... ప్రజలు డబుల్ ఎలిమినేషన్ కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ బోడుప్పల్‌లో భూ పోరాటం.. కవిత అరెస్ట్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితను బోడుప్పల్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈరోజు(గురువారం) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బోడుప్పల్‌లో భూ పోరాటానికి టీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బోడుప్పల్ చేరుకుని భూ పోరాటం చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో టీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. తోపులాట చోటు చేసుకోవడంతో కవితతో పాటు టీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

కాంగ్రెస్ సర్కార్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్: కవిత

ఉప్పల్‌లో ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు, మహిళల రక్తం చిందిందని కవిత అన్నారు. బొల్లారం పీఎస్ వద్ద టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. మహిళలు, తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మాత్రమే అడిగాం తప్ప వేరే డిమాండ్లు ఏమీ అడగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఉద్యమకారులకు వాళ్లు ఇస్తామన్న 250 గజాల స్థలం ఇవ్వాలని మాత్రమే అడిగామని తెలిపారు. కచ్చితంగా ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అడిగితే ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేసి రక్తం చిందేలా కొట్టడం అన్యాయమన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను ఈ ప్రభుత్వానికి రోజూ గుర్తు చేస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు.

# తెలంగాణ భవన్ వద్ద హైడ్రామా.. హరీశ్ రావు అరెస్ట్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

గురుకులాల నిర్వహణ, అవినీతి ఆరోపణల అంశంపై గన్‌పార్క్ దగ్గర మంత్రులతో చర్చకు బీఆర్ఎస్ సిద్ధమైంది. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్ నుంచి గన్‌పార్క్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కారు దిగి పాదయాత్రగా వెళ్లేందుకు హరీశ్ రావు యత్నించారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆయన కిందపడిపోయారు. ఆ వెంటనే మాజీ మంత్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరీశ్‌తో పాటు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.

మేం వెళ్తున్నది గొడవలకు కాదు.. చర్చలకు: హరీశ్ రావు

గురుకులాల అంశంపై చర్చకు ప్రెస్‌క్లబ్‌కు రమ్మంటే.. మంత్రులు గన్‌పార్క్ దగ్గరకు రమ్మన్నారని హరీశ్ రావు అన్నారు. 'మీరు రమ్మన్న చోటుకే వస్తున్నాం.. మాకెలాంటి భేషజాలు లేవు. మేం వచ్చే వరకు మంత్రులు అక్కడే ఉండాలి. ఎలాంటి గొడవలు వద్దు.. కూర్చుని మాట్లాడుకుందాం' అని అన్నారు. అయితే చర్చకు వస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. సవాళ్లు విసరడం ఎందుకు? అడ్డుకోవడం ఎందుకు అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'మేం వెళ్తున్నది గొడవలకు కాదు.. చర్చలకు' అని చెప్పుకొచ్చారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పారిపోయిందంటూ దుయ్యబట్టారు. అవినీతి జరిగింది కాబట్టే భయపడుతున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు.

గన్‌పార్క్‌కు ముగ్గురు మంత్రులు...

గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా గన్‌పార్క్‌కు ముగ్గురు మంత్రులూ చేరుకుని.. అమరవీరుల స్థూపం దగ్గర కూర్చున్నారు. మంత్రులకు మద్దతుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గన్‌పార్క్‌కు వచ్చారు. తెలంగాణ మంత్రులు, మాజీ మంత్రుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో గన్‌పార్క్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. అటు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్, తెలంగాణ భవన్ దగ్గర కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం!

## వీబీ-జీ-రామ్-జీ పథకానికి శ్రీకారం

**తిరుపతి,**

రాష్ట్రంలో మాత్రం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జూలై 2వ తేదీన పథకాన్ని తిరుపతిలో ప్రారంభించనున్నారు. అదేరోజు జిల్లాలో కొత్త పథకం అమలులోకి రానుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.. బుధవారం నుంచి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, అజీవిక మిషన్ గ్రామీణ్ (వీబీ-జీ-రామ్-జీ)'గా మారింది. వలసలకు అడ్డుకట్ట వేస్తూ 2006లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణులకు పనులు కల్పిస్తూ తీసుకొచ్చిన ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ మంగళవారంతో ముగిసింది. బుధవారం నుంచి వీబీ-జీ-రామ్-జీ అమల్లోకి వస్తున్నా.. గురువారం తిరుపతి జిల్లాలోని ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె పంచాయతీ మంగంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కమలేష్ పశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా, ప్రతి మండలం లోనూ ఒక పంచాయతీలో.. వీబీ-జీ-రామ్-జీ పథకాన్ని బుధవారం నుంచి అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)ద్వారా కొత్త పథకాన్ని కొనసాగించనున్నారు. ఇందుకోసం డ్వామా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. కాగా, ఇప్పటి వరకు కూలీలకు తప్పనిసరిగా వంద రోజుల ఉపాధి పనులు కల్పిస్తున్నారు. వీబీ-జీ-రామ్-జీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉండి ఉపాధి పనులకు వచ్చే ప్రతి కుటుంబానికి ఏటా 125 పనిదినాలు కల్పిస్తారు. రెండు వారాలకు ఒకసారి ఆన్‌లైన్ ద్వారా నగదు చెల్లిస్తారు. ఒకవేళ చెల్లింపుల్లో జాప్యం జరిగితే, ప్రత్యేక పరిహారం చెల్లిస్తారు. ఆరు నెలలకు ఒక సారి సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. క్షేత్ర స్థాయిలోని లోపాలు ఎప్పటికప్పుడు సవరించడానికి కూలీల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, త్వరతగతిన పరిష్కారం చేపట్టనున్నారు. పశువుల కొట్టాలు, కంపోస్టు పిట్స్, అమృత్/మినీ అమృత్ సరోవర్లు, పశువులకు చెరువులు, పూడికతీత, పునరుద్ధరణ, చెక్‌డ్యాంల పూడికతీత, ఫీడర్లు, ఫీల్డ్ ఛానెళ్లు, తవ్విన చెరువులు, చేపల చెరువులు, పశుమేత అభివృద్ధి, ఇంకుడు కుంటలు, మేజిక్ కాలువలు, రీ బుష్ ఎ÷-లాంటేషన్, కొత్త చెక్ డ్యాంలు, ఎ÷-లాంటేషన్, నర్సరీలు, సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, బీటీ రోడ్లు, ట్రెంచ్‌లు తదితర పనులు చేపట్టనున్నారు. ఈ పనులను చూస్తుంటే.. రైతులకు పాక్షికంగా మేలు చేసేలా ఉంది. నూతన సంస్కరణలతో వ్యవసాయరంగానికి, రైతాంగానికి పూర్తిగా ప్రయోజనం చేకూరనుంది.

## ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లు అందచేత

**అనకాపల్లి,**

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో లబ్దిదారులకు మంత్రులు, అధికారులు పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పాత పెద్దిరెడ్డి వారి వీధిలో హోం మంత్రి అనిత పెన్షన్లను పంపిణీ చేశారు. వర్షంలో కూడా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట వార్డుల్లో పర్యటించిన అనిత.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మామిడిపండ్లు అమ్మే పైడమ్మతో హోం మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఆపై ఆమె వద్ద పండ్లను కొనుగోలు చేశారు. పాయకరావుపేటలో రోడ్డుపక్కన టిఫిన్ షాపు నిర్వాహకురాలిని పలకరించారు. అక్కడే స్థానిక నాయకులతో కలిసి అనిత గారెలు తిన్నారు. అనంతరం పాయకరావుపేట ఖఊఅలో నూతన భవనాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు.

## పేదవారి కళ్లల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యం

### సిఎం ఆదేశాలతో ఇంటింటికి వెళ్లి పెన్షన్ల పంపిణీ

**విజయవాడ,**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఇంటింటికీ పెన్షన్ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పాల్గొన్నారు. ప్రజలకు స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు అంతా కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇచ్చే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డు సృష్టించిందన్నారు. పేదవారి కళ్లల్లో ఆనందం చూడాలనే ముఖ్యమంత్రి పెన్షన్ పెంచారని చెప్పారు. ఏపీలో ప్రతి సంవత్సరం రూ.32 వేల కోట్లు పెన్షన్‌గా ఇస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా.. ప్రతినెలా ఈ పెన్షన్ల కార్యక్రమం ఒకటో తేదీన తెల్లవారుజామున 6 గంటలకు మొదలుపెట్టి 8:30 నుంచి 9 గంటలకు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రజలందరూ హర్షధ్వానాలతో ఆమోదిస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగివున్న ట్రక్కును ఢీకొన్న బస్సు

### మంటలు చెలరేగడంతో ఏడుగురు సజీవ దహనం

**దౌసా,**

రాజస్థాన్‌లో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు,౹÷ర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## ఆటోలోనే గర్భిణీ ప్రసవం

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభుత్వాలు మారుతున్నా ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు, వైద్య సౌకర్యాలు మాత్రం మెరుగుపడటం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో అర్ధరాత్రి వేళ ఒక గర్భిణీకి ఎదురైన అనుభవం ఇక్కడి వైద్యు లీలలను కళ్ళకు కడుతోంది. పినపాక మండలం అమరారం గ్రామానికి చెందిన కలివేటి సంధ్య అనే గర్భిణీకి అర్ధరాత్రి అకస్మాత్తుగా పురిటి నొప్పులు వచ్చాయి. అత్యవసర సహాయం కోసం కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు ప్రయత్నించగా అది అందుబాటులో లేదు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన 108 వాహనాన్ని వేరే ప్రాంతానికి తరలించడమే దీనికి కారణం. విధిలేని పరిస్థితుల్లో వారు ఒక ఆటోను మాట్లాడుకుని సంధ్యను జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తీరా అక్కడికి వెళ్లేసరికి పీహెచ్‌సీ తాళం వేసి ఉండటంతో వారి ఆశలు అడియాశలయ్యాయి. అక్కడి నుండి పినపాక పీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే సంధ్య ఆటోలోనే ఒక బిడ్డకు జన్మనిచ్చింది. తొలి కాన్పు కావడంతో ఆమె పురిటి నొప్పులతో అల్లాడిపోయింది. తీవ్ర రక్తస్రావం కావడంతో నరకయాతన అనుభవించింది. ప్రస్తుతం మణుగూరులోని 100 పడకల ఆసుపత్రిలో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. రాత్రి వేళల్లో పీహెచ్‌సీలు మూసి ఉంచడం, అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### వెనిజులాలో శక్తివంతమైన భూకంపాలు

### రాజధాని కారకాస్‌లో భారీ విధ్వంసం

### కొనసాగుతున్న సహాయక, రెస్క్యూ చర్యలు

### అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం



**కారకాస్,**

లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. రాజధాని కారకాస్‌లోని అల్టమీరా, చకావో ప్రాంతాలలో అనేక భవనాలు కూలిపోయినట్లు నివేదికలు వెలువడ్డాయి. సహాయక బృందాలు వెంటనే రెస్క్యూ, పునరావాస చర్యలను ప్రారంభించాయి. చకావో ప్రాంతం నుంచి కనీసం 18 మందిని సజీవంగా బయటకు తీశారు. ఫాల్కన్ రాష్ట్రంలో 22 మంది గాయపడినట్లు నిర్ధారించారు. పదిహేను మంది ఇంకా గల్లంతయ్యారు. స్థానిక అధికారులు సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు. తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని చెప్పారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అంతర్జాతీయ సహాయం కోరతామని అన్నారు. యుఎస్ జియోలాజికల్ సర్వే తన ప్రాథమిక అంచనాలో, విస్తృత ప్రాణనష్టం, అపారమైన విధ్వంసం సంభవించవచ్చని పేర్కొంది. మృతుల సంఖ్య లక్ష వరకు ఉండవచ్చని ఆ సంస్థ అంచనా వేసింది. అయితే, మొత్తం మరణాలు, గాయపడిన వారి సంఖ్యను ఇంకా అధికారికంగా విడుదల చేయలేదు. ముందస్తు జాగ్రత్త చర్యగా మైకెటియా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. పలు పాఠశాలలను మూసివేశారు. అయితే, చమురు ఉత్పత్తికి గానీ, ఇంధన మౌలిక సదుపాయాలకు గానీ పెద్ద నష్టం జరిగినట్లు నిర్ధారణ కాలేదు. వెనిజులా కరేబియన్ ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే చోట ఉంది, అందువల్ల అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ఏడాదిలో ఒకసారైనా పెద్ద భూకంపం సంభవించే ప్రమాదం ఉంది. మార్చి 26, 1812న, కారకాస్, మెరిడాలో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ సమయంలో వెనిజులా స్పెయిన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడుతోంది. ఖూ+ూ ప్రకారం, ఈ భూకంపంలో సుమారు 30 వేల మంది మరణించారు. దేశ చరిత్రలోనే అత్యంత వినాశకరమైన భూకంపంగా దీనిని పరిగణిస్తారు. 1967 జూలై 29న కారకాస్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనేక బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. దాదాపు 200 నుంచి 300 మంది మరణించారు. దీని తర్వాత, దేశంలో భవన నిర్మాణ నిబంధనలను మరింత కఠినతరం చేశారు.


## ముఖం చాటేసిన నైరుతి

### దేశవ్యాప్తంగా వర్షాల కోసం ఎదరుచూపు

### ఏరువాక సాగక రైతన్న ఆందోళన

**న్యూఢిల్లీ,**

:దేశంలో నైరుతి రుతుపవనాలు జూన్ 4న కేరళ తీరాన్ని తాకినప్పటికీ, దేశంలోని చాలాప్రాంతాలు ఇంకా వర్షాల కోసం వేచి చూస్తున్నాయి. గత 146 ఏండ్ల వాతావరణ చరిత్రలో ఈ జూన్ నెల అత్యంత పొడిగా నమోదైన నెలల్లో ఒకటిగా నిలిచిందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. మొత్తంగా దేశంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ ముఖం చాటేశాయి. జూన్ 4 నుంచి 28 మధ్య సాధారణంగా 141.4 ఎంఎం వర్షం కురవాల్సి ఉండగా, ఈసారి 77.1 ఎంఎం వర్షపాతమే నమోదైంది. కదిలే మేఘాలు ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాలు, దక్షిణ-మధ్య అరేబియా సముద్రానికే పరిమితమయ్యాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన వర్షపాతం పటం రుతుపవనాల అస్థిర ప్రభావాన్ని తెలియజేస్తున్నది. గుజరాత్ 86 శాతం వర్షపాతలోటుతో ఉండగా, మహారాష్ట్రలో 60 శాతం లోటు నమోదైంది. మధ్యప్రదేశ్‌లో 42 శాతం, యూపీలో 59 శాతం, బీహార్‌లో 52 శాతం, ఒడిశాలో 53 శాతం, తెలంగాణలో 32 శాతం, కర్ణాటకలో 47 శాతం వర్షపాత లోటు రికార్డయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ.. ఎల్ నినో ప్రభావం వల్ల చాలాప్రాంతాల్లో చినుకుజాడ కరువైంది. వానకాలం సాగుపై రైతుల్లో ఆందోళన పెరుగుతున్నది. జూన్ 15 నాటికి దేశంలోని దక్షిణ, తూర్పు, ఈశాన్య ప్రాంతాలకు విస్తరించిన రుతుపవనాలు, తర్వాత స్తంభించిపోయాయి. దేశంలోని చాలాప్రాంతాల్లో 40 శాతం తకువ వర్షపాతం నమోదయ్యింది. జూన్ నెల లోటును భర్తీ చేయడానికి కొంతసమయం పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. వాతావరణంలో తేమ శాతం పెరుగడం వల్ల, సుదీర్ఘ పొడికాలం తర్వాత అకస్మాత్తుగా కురిసే భారీవర్షాలు, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది.




ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో మహబూబాబాద్ జిల్లా మరిపెడలో 8.35 సెం.మీ, కరీంనగర్ జిల్లా రామడుగులో 6.94 సెం.మీ, కరీంనగర్ రూరల్‌లో 6.15 సెం.మీ, జగిత్యాల జిల్లా వెల్గటూర్‌లో 5.20 సెం.మీ, మెట్‌పల్లిలో 4.31 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో 5.20 సెం.మీ, సూర్యాపేట జిల్లా మద్దిరాళ్లలో 4.09 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయినట్టు అధికారులు తెలిపారు.

## వేల మంది సైన్యానికి ఇమామ్ ఎదురు నిలిచారు

### భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

### ఇమామ్ త్యాగాన్ని స్మరించుకున్న ప్రధాని

**న్యూఢిల్లీ,**

మొహర్రం పవిత్ర మాసం సందర్భంగా.. సత్యం, ధర్మం కోసం హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన అత్యున్నత త్యాగాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్మరించుకున్నారు. ఈ మేరకు ఆయన తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ (గతంలో ట్విట్టర్) ద్వారా ఒక సందేశాన్ని పంచుకున్నారు. “హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగం... సత్యం, న్యాయం కోసం స్థిరంగా పోరాడేలా ఎంతో మందికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఇది అచంచలమైన ధైర్యం, విశ్వాసానికి సజీవ ప్రతీకగా నిలుస్తుంది” అని ప్రధాని మోదీ తెలిపారు. స్లాం మత ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త మనవడే (కూతురు ఫాతిమా, అల్లుడు అలీల కుమారుడు) హజ్రత్ ఇమామ్ హుస్సేన్. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన మొహర్రంలో 10వ రోజును 'ఆషూరా' ( అని పిలుస్తారు. ఈ రోజున షియా ముస్లింలు ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల అమరత్వాన్ని స్మరించుకుంటూ, దీనిని అత్యంత విషాద దినంగా పాటిస్తారు. క్రీస్తుశకం 680 (హిజ్రీ సంవత్సరం 61)లో ప్రస్తుత ఇరాక్ దేశంలోని 'కర్బలా' అనే ప్రాంతంలో జరిగిన చారిత్రాత్మక యుద్ధంలో ఈ మహా త్యాగం జరిగింది. ఆ సమయంలో ఉమయ్యద్ రాజవంశానికి చెందిన పాలకుడు యజీద్ , తనను ఇస్లామిక్ సామ్రాజ్యానికి ఏకైక నాయకుడిగా (ఖలీఫాగా) అందరూ అంగీకరించాలని డిమాండ్ చేశాడు. అయితే, యజీద్ ఒక క్రూరుడు, అవినీతిపరుడు, ఇస్లాం ప్రాథమిక, నైతిక సూత్రాలకు విరుద్ధంగా పాలించేవాడు. ఆయన పాలనను అంగీకరిస్తే, అది సత్యం, ధర్మాన్ని కాలరాయడమే అవుతుందని ఇమామ్ హుస్సేన్ దృఢంగా భావించారని ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా లోని ఇస్లామిక్ హిస్టరీ అండ్ బ్యాటిల్ ఆఫ్ కర్బలా చెబుతోంది. అధికార దాహంతో ఉన్న యజీద్‌కు లొంగిపోవడానికి నిరాకరించిన ఇమామ్ హుస్సేన్, కేవలం 72 మంది కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి యజీద్ పంపిన వేల మంది సైన్యంతో కర్బలా మైదానంలో ఎదురునిలిచారు. ఆ చిన్న సమూహంలో 6 నెలల పసికందుతో పాటు మహిళలు, వృద్ధులు కూడా ఉన్నారు. శత్రువులు వారి దారుణత్వాన్ని ప్రదర్శిస్తూ, యూఫ్రటీస్ నది నుంచి ఇమామ్ హుస్సేన్ బృందానికి చుక్క నీరు కూడా అందకుండా మూడు రోజుల పాటు అడ్డుకున్నారు. మండుటెండలో దాహంతో అలమటిస్తున్నప్పటికీ వారు ధర్మాన్ని వీడలేదు. చివరగా, ఆషూరా రోజున జరిగిన అసమాన పోరులో హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు అత్యంత దారుణంగా, వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

### సర్ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలి

**వరంగల్,**

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం అని బిజెపి నేతలు అన్నారు. ఓటరు జాబితా సవరణ పక్రియ ప్రారంభం కాగా ఎన్యుమరేషన్ పంపిణీ పక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ద్వారా కచ్చితమైన సమాచారంతో కూడిన ఓటరు జాబితా తయారవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే పార్టీపరంగా బీఎల్ఏలను నియమించామని, వారు బూత్ స్థాయిలో ఓటర్లను కలుస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో మ్యాపింగ్ దాదాపు పూర్తయ్యిందని, హనుమకొండ వంటి పట్టణాల్లో మ్యాపింగ్ కొంత కష్టతరంగా మారిందనే సమాచారం పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నామన్నారు. కానీ, ఓటరు మ్యాపింగ్ చేసేందుకు ఎన్నికల కమిషన్, బీఎల్‌వోలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. భారతదేశం ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తున్నదేశమని, ప్రజాస్వామ్యంలో ప్రజలు వారి ప్రతినిధులను ఓటు హకు ద్వారా ఎన్నుకొంటారని, నేడు జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పక్రియ అని అన్నారు. ఓటరు విధిగా తన ఓటును 2002 ఓటర్ లిస్ట్ ప్రకారం మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు. డబుల్, డెత్ ఓటర్ లేకుండా అర్హత కలిగిన వారి ఓటు ఉండేలా, కొత్త ఓటరును సైతం నమోదయ్యే విధంగా బీఆర్ఎస్ పార్టీ, పార్టీ నియమించిన బీఎల్‌వోలు పనిచేస్తున్నారని తెలిపారు. సర్ పక్రియపై పార్టీ పరంగా ఇప్పటికే డివిజన్ల వారీగా సమావేశాలు సైతం నిర్వ హించామని స్పష్టం చేశారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాజేష్

# సంపాదకీయం...

# ఇథనాల్ వినియోగం మోదమా.. ఖేదమా?

ప్రస్తుతం భారతదేశం ఏటా దిగుమతి చేసుకుంటున్న పెట్రోల్/ముడిచమురు 235 మిలియన్ మెట్రిక్ టన్నులు. మన దేశీయ వినియోగంలో 85% దిగుమతుల మీదనే ఆధారపడుతున్నాం. ఇందుకోసం మనం చెల్లిస్తున్న విదేశీమారకం భారతదేశ లెక్కల్లో సుమారు రూ. 20 లక్షల కోట్లు. రోజురోజుకూ పెరిగిపోతున్న పెట్రోల్/ డీజిల్ వాడకం దేశ ఆర్థిక వ్యవస్థ మీద అంతులేని ప్రభావాన్ని చూపిస్తున్నది. ప్రత్యామ్నయ మార్గాలు వెతుక్కోకపోతే భవిష్యత్తులో మరింత భారం పెరిగిపోతుంది. ఈ మాటలు ఎవరు చెప్పినా అక్షర సత్యాలే. దీనికి తోడు ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన పెట్రోల్ వాడకంతో వాతావరణంలో పెరిగిపోతున్న కార్బన్‌మోనాక్సైడ్, హైడ్రోకార్బన్స్, ఓజోను పొరకు నష్టం చేస్తూ భయపెడుతున్నాయి, వాతావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి దేశానికీ తప్పనిసరి అయింది. ఈ క్రమంలో పెట్రోలు దిగుమతులు తగ్గించే దిశలో, పర్యావరణాన్ని రక్షించే ఆలోచనతో గత ప్రభుత్వాలు సోలార్ విద్యుత్తును, బయోఎనర్జీని, ఎలక్ట్రిక్ విద్యుత్తును ప్రోత్సహించే ఎన్నో ప్రణాళికలు చేపట్టడం జరిగింది. పర్యావరణానికి మేలు జరుగుతుంది అన్న ఆలోచనతో 2006 లోనే అప్పటి ప్రభుత్వం కొత్త ప్రణాళికకు రూపకల్పన చేసింది. ఇ-20 ఇంధనంతో నడిచే లక్ష్యాన్ని 2025 నాటికే సాధించాలని తీర్మానించినప్పటికీ, ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుండి అన్ని వాహనాల్లో ఇ20 ఇంధనం మొదలయ్యింది. ప్రభుత్వ అంచనాల ప్రకారం పెట్రోల్‌లో 20% ఇథనాల్ కలపడం సాకారమైతే ప్రతి ఏటా ఒక లక్ష యాభైవేల కోట్ల రూపాయల వరకు విదేశీ మారకద్రవ్యం మనకు మిగులుతుంది. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న ఇథనాల్ సుమారు 1500 కోట్ల లీటర్లు. అందులో చెరుకు నుండి 800 నుండి 850 కోట్ల లీటర్లు, ఇతర ధాన్యాల (వరి, మొక్కజొన్న) నుండి 600 నుండి 700 కోట్ల లీటర్లు ఉత్పత్తి అవుతున్నది. ఇ20 ఇంధన లక్ష్యానికి అవసరమయ్యే ఇథనాల్ 1016 కోట్ల లీటర్లుగా ప్రభుత్వం అంచనా వేసింది. అదే విధంగా కెమికల్ ఇండస్ట్రీలో 40% అవసరాలకు ఇథనాల్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ లెక్కన దేశంలో మొత్తం అవసరాలకు ప్రతి ఏడు 1350 నుండి 1600 కోట్ల లీటర్ల ఇథనాల్ అవసరం ఉన్నది. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే ఇథనాల్‌లో 84% అమెరికా, బ్రెజిల్ దేశాల నుండి ఉత్పత్తి అవుతున్నది. భారతదేశంలో ఇప్పటివరకూ ఉత్పత్తి అయ్యే ఇథనాల్‌లో 60% చెరుకుపంట ఆధారంగా జరిగింది. కేవలం మద్యంలో కలపడమే ప్రధాన అవసరంగా కొనసాగడం వలన ఈ విషయమై పెద్దగా ఆలోచించాల్సిన అవసరం రాలేదనే చెప్పాలి. కానీ ఇప్పుడు ఇథనాల్ ఉత్పత్తికి ఇతర మార్గాలు వెతుకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకు రెండు కారణాలున్నాయి, ఒకటి దేశీయ చెరుకు దిగుబడి ప్రతియేటా 400 నుండి 450 మిలియన్ మెట్రిక్ టన్నులు, దేశంలో వినియోగమవుతున్న చెక్కర ప్రతి యేడు 25 మిలియన్ మెట్రిక్ టన్నులు ఇందుకు అవసరమైన చెరుకు 230 నుండి 250 మిలియన్ మెట్రిక్ టన్నులు, ఇప్పటికే 100 నుండి 110 మెట్రిక్ టన్నుల చెరుకు ఇథనాల్ ఉత్పత్తి కోసం వినియోగిస్తున్నాం. అదే విధంగా 100 మెట్రిక్ టన్నులకుపైన చెరుకును (20 -30%) బెల్లం, ఖండసారి తయారీ కోసం వినియోగిస్తున్నాం. భారతదేశంలో చెరుకు పంటకు అనుకూలంగా ఉన్న భూమి సుమారు 5 నుండి 5.5 మిలియన్ హెక్టారులు, ప్రస్తుతం ఇంచుమించు అంతేస్థాయిలో రైతులు చెరుకును పండిస్తునారు. అంటే భవిష్యత్తులో చెరుకు సాగు విస్తరణ పెద్దమొత్తంలో సాధ్యం కాదు అనే చెప్పాలి. ఇథనాల్ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యం కాదు. దేశంలోని వాతావరణ పరిస్థితులను బట్టి చూసినా, నీటి లభ్యతనుచూసినా చెరుకు పంటను విస్తరించడం సాధ్యం కాదని చెప్పవచ్చు.

# ప్రయోగానికి విక్రమ్-1 రాకెట్ సిద్ధం.. చరిత్ర సృష్టించనున్న హైదరాబాదీ స్టార్టప్

భారతీ అంతరిక్ష రంగంలో.. హైదరాబాద్ కంపెనీ కొత్త పుంతలు తొక్కనున్నది. నగరానికి చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రూపొందించిన విక్రమ్-1 రాకెట్ త్వరలో నింగికి ఎగరనున్నది. తొలిసారి దేశంలో ఓ ప్రైవేటు కంపెనీ.. ఆర్బిటాల్ క్లాస్ రాకెట్‌ను డెవలప్ చేసింది. విక్రమ్-1 రాకెట్ టెస్ట్ ఫ్లయిట్‌కు మిషన్ ఆగమన్ అని పేరు పెట్టారు. ప్రస్తుతం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ సెంటర్‌లో ఉన్న ఫస్ట్ లాంచ్ ప్యాడ్‌లో ఆ రాకెట్ సిద్ధంగా ఉన్నది.జూలై 12 నుంచి ఆగస్టు 4వ తేదీ మధ్య ఈ రాకెట్‌ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి. గతంలో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థలో పనిచేసిన ఇంజినీర్లు ఈ స్కైరూట్ కంపెనీని స్థాపించారు. రాకెట్ ల్యాబ్ కంపెనీ తరహాలో స్కైరూట్ చిన్న తరహా రాకెట్లను నిర్మిస్తున్నది.ఏడంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను మల్టీస్టేజ్ లాంచ్ వెహికిల్‌గా రూపొందించారు. దిగువ భూ-కక్ష్యలోకి సుమారు 350 కిలోగ్రాముల పేలోడ్‌ను ఈ రాకెట్ మోసుకెళుతుంది. భారత్‌కు చెందిన బిలియన్ డాలర్ల స్పేస్ స్టార్టప్‌గా స్కైరూట్ నమోదు అయ్యింది.

# రాష్ట్ర కేబినెట్ సమావేశానికి మంత్రి కొండా సురేఖ దూరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దూరంగా ఉన్నారు. ఈ కీలక భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పదిహేను మంది మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి సలహాదారు కె.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అయితే, అనారోగ్య కారణాలతోనే మంత్రి సురేఖ ఈ సమావేశానికి హాజరుకాలేదని, ఈ మేరకు ఆమె కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి ముందస్తు సమాచారం అందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.రాష్ట్రంలో తొలిసారిగా కాగిత రహితంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక మంత్రివర్గ సమావేశానికి మహిళా మంత్రి హాజరు కాకపోవడం రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామక ప్రక్రియ తనకు కనీస సమాచారం లేకుండా జరగడం పట్ల తీవ్ర అసంతృప్తితోనే ఆమె ఈ కేబినెట్ మీటింగ్ కు దూరంగా ఉన్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఆమె గైర్హాజరుకు కారణం అనారోగ్యమా లేక అసంతృప్తా అన్న విషయాలపై పూర్తి స్థాయి స్పష్టత రావాల్సి ఉంది.

# పది లక్షలిస్తే నలబై లక్షలిస్తామంటూ భారీ మోసం

## ఆర్ఎస్ఐ, కానిస్టేబుల్ సహా ముఠా అరెస్టు

పది లక్షల రూపాయలు ఇస్తే నలభై లక్షలు ఇస్తామంటూ అమాయకులకు ఆశ చూపి నిలువునా దోచుకుంటున్న భారీ ముఠాను ఖమ్మం జిల్లా సత్తుపల్లి పోలీసులు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ మీడియాతో పంచుకున్నారు. ఏలూరు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన ఈద చంటి బాబు అనే వ్యక్తి మరో పదమూడు మందితో కలిసి అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు ఈ మోసాలకు తెరలేపాడు. వీరు కొన్ని సిమ్ కార్డులు తీసుకుని పలువురికి ఫోన్లు చేసి, తాము రియల్ ఎస్టేట్ వ్యాపారులమని, తమ వద్ద రెండు కోట్ల రూపాయల బ్లాక్ మనీ ఉందని నమ్మించేవారు. ఆదాయపు పన్ను శాఖ సమస్యలు ఉన్నాయని, ఆ బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకునే క్రమంలో పది లక్షల నగదు ఇస్తే మీ ఖాతాకు నలభై లక్షలు బదిలీ చేస్తామని అమాయకులకు ఆశ చూపేవారు.బాధితులు వారి మాటలు నమ్మి పది లక్షల రూపాయల నగదు తీసుకురాగానే, ముఠాలోని ఓ వ్యక్తి వెళ్లి వారికి పిల్లలు ఆడుకునే డమ్మీ కరెన్సీ నోట్లు ఉన్న బ్యాగును ఇచ్చి లెక్కపెట్టమని చెప్పేవాడు. సరిగ్గా అదే సమయంలో పథకం ప్రకారం నకిలీ పోలీసుల వేషంలో ముఠా సభ్యులు కారులో అక్కడికి చేరుకుని, దొంగ నోట్ల వ్యాపారం చేస్తున్నారని, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అని బెదిరించి వారి వద్ద ఉన్న నగదును లాక్కుని పరారయ్యేవారు. గత నెల ఇరవై ఐదవ తేదీన కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్ రెడ్డి అనే బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మొత్తం పద్నాలుగు మంది సభ్యులున్న ఈ ముఠాలో పన్నెండు మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సత్తుపల్లి మండలం బి.గంగారం పదిహేనవ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ముల్లగిరి గోవర్ధన్, ఆర్ఎస్ఐ బైరా కేశవరావు కూడా ఉన్నట్లు ఏసీపీ వెల్లడించారు. నిందితుల నుంచి పదిహేడు లక్షల అరవై వేల రూపాయల నగదుతో పాటు ఐదు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను సత్తుపల్లి కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు జిపి లలో నూతన కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు----- మండల రామ్ మహేష్.

ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం ఇల్లందు మండలంలోని కొమ్ముగూడెం, విజయలక్ష్మీ నగర్, తిలక్ నగర్ గ్రామాలలో నూతన కాంగ్రెస్ కమిటిల ఎన్నికలు మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మండల రామమహేష్ అధ్యక్షతన నిర్వహించారు.నూతన కమిటిలలో భాగంగా కొమ్ముగూడెం, విజయలక్ష్మీ నగర్, తిలక్ నగర్ గ్రామాలలో స్థానిక నేతల అధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన అధ్యక్ష, కార్యదర్శుల ను ఎంపిక చేశారు. అనంతరం గ్రామీణ ప్రాంత ప్రజలతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం పై ఇల్లందు మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు మండల రామ్ మహేష్ చర్చించారు. ఈ సందర్భంగా మండల రామ్ మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ హక్కులు, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ తోపాటు వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం, రైతుబంధు రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తెలియపరచాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి ఎట్టి హరిక్రిష్ణ, మార్కెట్ డైరెక్టర్ వసంతరావు,ఇల్లందు మండలం సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి,సర్పంచులు తాటి యశోద,ధనసరి స్రవంతి,విజయలక్ష్మీ నగర్ ఉప సర్పంచ్ గుడెల్లి రేణుక,నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం,మూతి క్రిష్ణ, కాకటి భార్గవ్, కల్తీ పద్మ, ప్రసన్న కుమార్ స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్ల ఆధిపత్యం

భువనేశ్వర్‌లోని కలింగ స్టేడియంలో జరిగిన 65వ నేషనల్ ఇంటర్ స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026లో రిలయన్స్ ఫౌండేషన్ స్పోర్ట్స్ అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేసి అవార్డులను కొల్లగొట్టారు. లాంగ్ జంపర్లు అన్సీ సోజన్, ఎం. శ్రీశంకర్ మురళి ఉత్తమ మహిళా, ఉత్తమ పురుష అథ్లెట్లుగా ఎంపికయ్యారు. ఈ విజయాలు భారతీయ అథ్లెటిక్స్‌కు కొత్త ఊపిరి పోసినట్లయ్యాయి. అన్సీ సోజన్ మహిళల లాంగ్ జంప్‌లో 6.88 మీటర్ల దూకుడుతో లెజెండరీ అంజు బాబీ జార్జ్ 22 ఏళ్ల నుంచి ఉన్న జాతీయ రికార్డును (6.83 మీ.) బ్రేక్ చేశారు. ఇది ఆసియా గేమ్స్ క్వాలిఫికేషన్ మార్క్‌ను కూడా మించింది. అన్సీ తన ప్రదర్శన తర్వాత మాట్లాడుతూ, “రిలయన్స్ ఫౌండేషన్ స్పోర్ట్స్ నాకు అంతర్జాతీయ పోటీల అనుభవం, న్యూట్రిషన్, స్పోర్టింగ్ గూడ్స్ అందించింది. వైఫల్యాలు లేదా గాయాల సమయంలో కూడా వారు సపోర్టు ఇస్తారు” అని చెప్పారు. శ్రీశంకర్ మురళి పురుషుల లాంగ్ జంప్‌లో 8.38 మీటర్ల దూకుడుతో ఆసియా గేమ్స్ క్వాలిఫికేషన్ స్టాండర్డ్ సాధించి బంగారు పతకం సాధించాడు. ఇది భారత అథ్లెటిక్స్ చరిత్రలో ముఖ్యమైన మైలురాయి. రిలయన్స్ ఫౌండేషన్ ఇన్‌స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా అప్‌డేట్ల ప్రకారం, ఈ ఇద్దరూ ఉత్తమ అథ్లెట్లుగా ఎంపికై రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్ల ఆధిపత్యాన్ని సూచించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్లు అనేక రికార్డులు, పతకాలు సాధించారు. అనిమేష్ కుజూర్ 100మీ, 200మీలలో బంగారు పతకాలు గెలిచి స్ప్రింట్ డబుల్ సాధించారు. 100మీలో రిలయన్స్ ఫౌండేషన్ ఒకటి-రెండు స్థానాలు సాధించింది. యశస్ పి. (400మీ హర్డిల్స్), అను రాఘవన్ (మహిళల 400మీ హర్డిల్స్), ఆదర్శ్ రామ్ (హై జంప్) వంటి వారు కూడా ఆసియా గేమ్స్ క్వాలిఫై చేశారు. యశస్ కొత్త మీట్ రికార్డు సృష్టించారు.

# ఫామ్ లేని ఆటగాళ్లను తీసేసి సూర్యవంశీని ఆడించండి

## మాజీ దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సూచన




ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి ఒక్క అవకాశమూ ఇవ్వకపోవడంపై భారత మాజీ దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంగ్లాండ్ పర్యటనలో జరిగే తొలి మ్యాచ్ నుంచే అతడిని తుది జట్టులోకి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జట్టులో ఫామ్ కోల్పోయిన ఆటగాళ్లను పక్కనబెట్టి వైభవ్‌కు అవకాశం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో వైభవ్ సూర్యవంశీని ఇంకా ఎంతకాలం బెంచ్‌పైనే ఉంచుతారు? అతడికి ఎప్పుడు అవకాశం ఇవ్వాలి? అనే ప్రశ్నకు గవాస్కర్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. ఇకపై ఆలస్యం చేయకుండా ఇంగ్లాండ్‌తో జరిగే తొలి మ్యాచ్‌లోనే అతడిని ఆడించాలని సూచించారు. ఓపెనర్లను మార్చాల్సిన అవసరం లేకపోతే, వైభవ్‌ను మూడో స్థానంలోనైనా బరిలోకి దించాలని పేర్కొన్నారు. గత నెల రోజులుగా ఇదే విషయాన్ని చెబుతున్నానని గవాస్కర్ గుర్తుచేశారు. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ వైభవ్‌కు అవకాశం ఇవ్వవచ్చని, ఒక మ్యాచ్‌లో అభిషేక్‌తో, మరో మ్యాచ్‌లో సంజూ శాంసన్‌తో కలిసి ఓపెనింగ్ చేయించే అవకాశం జట్టు యాజమాన్యానికి ఉందన్నారు. యువ ఆటగాళ్లను తయారు చేయాలనే ఉద్దేశం ఉంటే ఆ సిరీస్ సరైన వేదికగా ఉపయోగపడేదని అభిప్రాయపడ్డారు. యువ ప్రతిభకు అవకాశాలు కల్పించడంలో జట్టు యాజమాన్యం విఫలమైందని, ముఖ్యంగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న నిర్ణయంపై గవాస్కర్ విమర్శలు గుప్పించారు. ఇకపై సమయం వృథా చేయకుండా వైభవ్‌ను జట్టులోకి తీసుకుంటే అతడు తన ప్రతిభను నిరూపించుకుంటాడనే నమ్మకాన్ని కూడా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో భారత పురుషుల జట్టు వరుసగా రెండో పరాజయాన్ని చవిచూసి సిరీస్‌ను కోల్పోయింది. 155 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టు చివరి బంతి వరకు పోరాడినా విజయానికి అడుగు దూరంలో నిలిచిపోయింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు పూర్తిగా విఫలం కావడంతో గెలవాల్సిన మ్యాచ్‌ను చేజార్చుకుంది. మధ్యవరుసలో తిలక్ వర్మ ఒంటరి పోరాటం చేశాడు. అతడు 46 బంతుల్లో 55 పరుగులు చేసి మూడు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. అయితే కీలక సమయంలో అతడు ఔటవడంతో భారత విజయావకాశాలు దెబ్బతిన్నాయి. అప్పటికే మిగతా ప్రధాన బ్యాటర్లు పెవిలియన్ చేరుకోవడంతో చివరి బంతి వరకు ఉత్కంఠ కొనసాగినా భారత్ కేవలం ఒక పరుగు తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను కూడా కోల్పోయింది. చివరి వరుసలో హర్షిత్ రాణా 10 బంతుల్లో 21 పరుగులు చేసి రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. అయితే అతడు చూపిన పోరాట స్ఫూర్తిని టాప్ ఆర్డర్ బ్యాటర్లు ప్రదర్శించలేకపోవడం భారత పరాజయానికి ప్రధాన కారణంగా మారింది. ఐర్లాండ్ బౌలర్లలో జై ముంద్రా, మ్యాట్ హాలండ్ తలా మూడు వికెట్లు తీసుకుని భారత బ్యాటింగ్‌ను కట్టడి చేసి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారు.



# బానిస కార్మికుల అమానుష హింసపై జాతీయ మానవ హక్కుల సంఘం సీరియస్




ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ముజఫర్ నగర్ జిల్లాలోని మండి గ్రామంలో ఓ పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమలో పన్నెండు మంది కార్మికులను నిర్బంధించి బానిసలుగా మార్చిన దారుణ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం స్వచ్ఛందంగా విచారణ చేపట్టింది. గత ఏడాదిన్నర కాలంగా తగినంత ఆహారం, వేతనాలు ఇవ్వకుండా అర్ధరాత్రి వరకు వారి చేత బలవంతంగా పని చేయించడంతో పాటు దారుణంగా హింసించినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై సంఘం తీవ్రంగా స్పందించింది. నిర్బంధంలో ఉన్న కార్మికులలో ఒకరు ఎలాగోలా అక్కడి నుంచి తప్పించుకుని స్థానిక తిటావి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. పోలీసుల దాడులతో మిగిలిన కార్మికులకు విముక్తి లభించింది. వైద్య పరీక్షల్లో వారిపై జరిగిన సుదీర్ఘమైన శారీరక హింస బయటపడింది. వారి ఒంటిపై తీవ్రమైన గాయాలు, కోతలు, ఎముకలు విరిగిన ఆనవాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ క్రమంలో ఒకరు మరణించినట్లు పోలీసులు గుర్తించగా, ఇంకా ఎవరైనా మరణించారా అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ వార్తలు నిజమైతే ఇది తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనే అని జాతీయ మానవ హక్కుల సంఘం పేర్కొంది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కు నోటీసులు జారీ చేసింది. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ప్రామాణిక విధివిధానాలు, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం నిబంధనల ప్రకారం ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని ముజఫర్ నగర్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. అలాగే, జాతీయ మానవ హక్కుల సంఘం గతంలో జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం బాధిత కార్మికుల వివరాలను తక్షణమే ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేసింది. మీడియా కథనాల ప్రకారం.. బాధితులు ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలతో పాటు నేపాల్‌కు చెందిన వారని తెలిసింది. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉపాధి, సరైన వేతనం, భోజన వసతి కల్పిస్తామని నమ్మించి వారిని మభ్యపెట్టి ఇక్కడికి తీసుకొచ్చారు. పరిశ్రమకు చేరుకున్న తర్వాత వారి మొబైల్ ఫోన్లు, గుర్తింపు కార్డులను లాక్కుని కుటుంబ సభ్యులతో మాట్లాడకుండా నిర్బంధించారు. కార్మికులు భయపడి అక్కడి నుంచి పారిపోకుండా ఉండేందుకు అత్యంత ప్రమాదకరమైన పిట్ బుల్ జాతి కుక్కలను ఉపయోగించి బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అమానుష ఘటనపై మానవ హక్కుల సంఘం కఠిన చర్యలకు ఉపక్రమించింది.

## లైంగికదాడి.. బ్లాక్ మెయిల్!

ఓ మహిళపై లైంగికదాడికి పాల్పడి, న్యూడ్ వీడియోలు చూపించి ఆమెను బ్లాక్మెయిలు పాల్పడిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇవాళ వెలుగులోకి వచ్చింది. బాధితురాలు, పోలీసుల వివరాల ప్రకారం.. గంగారాం ఏరియాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కంది జ్ఞానేశ్వర్ ఇంటి సమీపంలో ఉన్న తనతో పరిచయం పెంచుకుని లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపిం చింది. తనతో ఏకాంతంగా గడిపిన సమయం లో ఫొటోలు, వీడియోలు తీసి.. వాటిని చూ పించి బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించా డని పేర్కొంది. తాను ఇప్పటికే జ్ఞానేశ్వర్కు రూ.50 లక్షలు ఇచ్చానని, అయినా అతని నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో పోలీసు లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి జ్ఞానేశ్వర్ ను అరెస్టు చేశారు.

## సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కలకలం

### తల్లి పక్కన నిద్రిస్తున్న మూడేళ్ల బాలుడి కిడ్నాప్



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో దారుణం చోటుచేసుకుంది. తల్లి పక్కన గాఢ నిద్రలో ఉన్న మూడేళ్ల బాలుడిని ఓ గుర్తు తెలియని దుండగుడు అత్యంత చాకచక్యంగా అపహరించాడు. బాలుడి రక్షణ కోసం తల్లి తీసుకున్న జాగ్రత్తను సైతం బురిడీ కొట్టించి మరీ నిందితుడు ఈ కిడ్నాప్‌కు పాల్పడటంతో రైల్వేస్టేషన్ పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ బాధిత మహిళ తన మూడేళ్ల కుమారుడితో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిద్రిస్తోంది. రద్దీ ప్రాంతం కావడంతో బాలుడు ఎటు వెళ్లకుండా భద్రత కోసం తన చీర కొంగును చిన్నారికి కట్టి ఆమె పడుకుంది. అయితే, అర్ధరాత్రి సమయంలో అక్కడికి చేరుకున్న ఓ గుర్తుతెలియని వ్యక్తి.. ఎంతో నేర్పుగా చీర ముడిని విప్పి, గాఢ నిద్రలో ఉన్న ఆ బాలుడిని లేపుకొని ఎత్తుకెళ్లాడు. తెల్లవారు జామున నిద్రలేచి చూసిన తల్లికి కుమారుడు కనిపించక పోవడంతో ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురైంది. కన్నీరు మున్నీరుగా విలపిస్తూ స్టేషన్ పరిసరాలన్నీ గాలించినప్పటికీ చిన్నారి ఆచూకీ లభించలేదు. దీంతో బాధితురాలు వెంటనే జీఆర్పీ (గవర్నమెంట్ రైల్వే పోలీస్) అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుతో అప్రమత్తమైన రైల్వే పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు. స్టేషన్ ప్రాంగణంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించగా, ఓ గుర్తుతెలియని వ్యక్తి బాలుడిని ఎత్తుకెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. ఈ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు, బాలుడిని సురక్షితంగా రక్షించేందుకు ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్లు జీఆర్పీ పోలీసులు వెల్లడించారు.

## మీ డ్రింకుల్లో ఎనర్జీ ఎక్కడుంది..?

### రెడ్ బుల్ తో సహా ప్రముఖ బ్రాండ్లకు నోటీసులు

### తప్పుడు ప్రచారాలపై మండిపడ్డ ఆహార నియంత్రణ సంస్థ

దేశంలో ఆహార కల్తీ, నాసిరకం సరుకులపై ఉక్కుపాదం మోపుతున్న భారత ఆహార నియంత్రణ సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తాజాగా మార్కెట్లో లభ్యమవుతున్న ఎనర్జీ డ్రింక్స్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఉత్తేజం, ఉల్లాసం పేరిట యువత ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న ఆయా పానీయాల తయారీ సంస్థల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా విపరీతంగా అమ్ముడుపోతున్న ప్రముఖ ఎనర్జీ డ్రింక్స్ బ్రాండ్లకు భారీ షాక్ ఇస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వాటిలో రెడ్ బుల్, పెప్సీ సంస్థకు చెందిన అడ్రినలిన్ రష్, రిలయన్స్ క్యాంపా ఎనర్జీ, గోల్డ్ బూస్ట్, స్టింగ్, హెల్ ఎనర్జీతో పాటు కోకాకోలాకు చెందిన మాన్ స్టర్ ఎనర్జీ తదితర సంస్థల యాజమాన్యాలు ఉన్నాయి. ఎనర్జీ డ్రింక్స్ పేరుతో ప్రజలను మోసం చేస్తూ తప్పుడు బ్రాండింగ్ ఎందుకు చేస్తున్నారంటూ ఈ నోటీసుల్లో అధికారుల సూటిగా ప్రశ్నించారు. అసలు దేశంలో ఎనర్జీ డ్రింక్స్ లేదా అలాంటి ఉత్పత్తులకు అధికారికంగా ఎలాంటి అనుమతులు లేవని, వీటికి సంబంధించి ఆహార నియంత్రణ సంస్థ ఎలాంటి ప్రమాణాలను రూపొందించలేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయా పానీయాలపై ఎనర్జీ డ్రింక్ అని లేబుల్ ఎలా ముద్రిస్తారని తయారీదారులను నిలదీశారు. శరీరానికి అదనపు శక్తిని ఇస్తాయని, ఏకాగ్రతను పెంచుతాయని, మనస్సుకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని ఇస్తాయంటూ ఆయా బ్రాండ్లు చేసుకుంటున్న ప్రచారం యువతను పూర్తిగా తప్పుదోవ పట్టించడమేనని సంస్థ తీవ్రంగా పరిగణించింది. అధికారికంగా ఎనర్జీ డ్రింక్స్ కు ఎలాంటి అనుమతులు ఇవ్వకపోయినా, ఇలాంటి తప్పుడు ప్రచారం ఎలా




చేస్తున్నారని మండిపడింది. ఈ డ్రింక్స్ వాడకం వల్ల తలెత్తుతున్న దుష్ప్రభావాలపై వినియోగ దారుల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న ఫిర్యాదుల ఆధారంగానే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఎనర్జీ డ్రింక్స్ తయారీదారులు తప్పుడు బ్రాండింగ్ చేయడాన్ని తక్షణమే నిలిపివేసి, వెంటనే సరైన వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశించారు. ఈ నోటీసులకు స్పందించకుండా అదే పేరుతో అమ్మకాలు కొనసాగిస్తే మాత్రం చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని భారత ఆహార నియంత్రణ సంస్థ యాజమాన్యాలను హెచ్చరించింది.

## చర్చకు పిలిచి తోకముడిచిన మంత్రులు: పోలీసులతో అడ్డుకోవడంపై హరీశ్ రావు ధ్వజం



ముగ్గురు మంత్రులకు ఫోన్ చేసినా ఒక్కరు కూడా స్పందించడం లేదని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాల్లో అవినీతిపై చర్చకు రావాలని సవాల్ చేసిన కాంగ్రెస్ నాయకులు తీరా సమయానికి పారిపోయారని ఆయన విమర్శించారు. గన్‌పార్కుకు రావాలని వారే సవాల్ చేశారని, వారు చెప్పినట్లే అక్కడికి వెళుతుంటే పోలీసులతో అడ్డుకోవడం దారుణమన్నారు. గన్‌పార్కుకు వస్తే తన వద్ద ఉన్న ఆధారాలన్నీ బయటపెడతానని ఆయన స్పష్టం చేశారు. ఒకసారి గన్‌పార్కు, మరోసారి తెలంగాణ భవన్ అంటూ కాంగ్రెస్ పార్టీ తోక ముడిచిందని ఎద్దేవా చేశారు. బహిరంగ చర్చ జరిగితే తమ అవినీతి బండారం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతోనే కాంగ్రెస్ నాయకులు ఈ డ్రామాలకు తెరతీశారని విమర్శించారు. బ్రోకర్లకు టెండర్లు కట్టబెట్టి తప్పు చేశారు కాబట్టే, చర్చకు వస్తుంటే కావాలనే అడ్డుకుంటున్నారని ఆయన సూటిగా నిలదీశారు. తప్పు చేయకపోతే తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. అంతకు ముందు, మంత్రుల ఆహ్వానం మేరకు గన్‌పార్కుకు బయలుదేరిన హరీశ్ రావు సహా ఇతర బీఆర్ఎస్ నాయకుల బృందాన్ని పోలీసులు తెలంగాణ భవన్ వద్దే అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బలవంతంగా నెట్టేయడంతో హరీశ్ రావు కింద పడిపోయారు. దీంతో పోలీసుల తీరుపై పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు, పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట జరగడంతో తెలంగాణ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## పల్లెలు మెరవాలి.. ప్రజలు మురవాలి:ఎమ్మెల్యే మల్‌రెడ్డి

ప్రతి పల్లె అభివృద్ధి పథంలో మెరిసేలా, ప్రజలందరూ మురిసేలా ప్రగతికి బాటలు వేయడమే తన ప్రధాన లక్ష్యమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఉద్ఘాటించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు బాధ్యత పూర్తిగా తనదేనని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు తదితరులు గురువారం నాడు తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండున్నరేళ్ల కాలంలో గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, దానికి ఎమ్మెల్యే అందించిన పూర్తి సహకారం పట్ల ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని మరిన్ని సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా తులేకలాన్ గ్రామంలోని రోడ్ల పరిస్థితి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను ఆయనకు విన్నవించారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే, గతంలో మంజూరు చేసిన నిధులు, వాటితో గ్రామంలో చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. గ్రామ ముఖచిత్రాన్ని మార్చేందుకు అవసరమైన మరిన్ని నిధులను మంజూరు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఊరినీ ఎలాంటి



సమస్యలు లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తాను పనిచేస్తున్నట్లు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తులేకలాన్ గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఆ ఊరిని అన్ని విధాలా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ కు ఈసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్రంలో రాజకీయ దుమారం రేగింది. ఇరువర్గాల నేతలు చర్చకు సిద్ధమవ్వడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. టెండర్ల విలువ కంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని అన్నారు. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను మాకు అంటించాలని చూస్తున్నారా అంటూ ప్రశ్నించారు పొంగులేటి. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి తమ ప్రభుత్వానికి లేదని.. గన్ పార్క్ దగ్గర మంత్రులు గంట సేపు వేచి చూశారని అన్నారు. మీరు తెలంగాణ భవన్ లో చిట్ చాట్ పేర్లతో టైమ్ పాస్ చేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ గూండాగిరికి బయపడేవాళ్ళం కాదని...అధికారంలో ఉన్న పదేళ్లు బిఆర్ఎస్ అహంకారం దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. బిఆర్ఎస్ నేతల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని... తెలంగాణను ఎలా కొల్లగొట్టారో అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి వివరించారని అన్నారు. ప్రభుత్వం రద్దు చేసి ఎన్నికల రావాలని మతి భ్రమించి మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి అన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి శాఖల సమన్వయం అవసరం: జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ పన్నెండవ విడత కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఆపరేషన్ ముస్కాన్ అమలుపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ఆయన పాల్గొన్నారు. అదృశ్యమైన పిల్లలను గుర్తించి రక్షించడం, బాల కార్మికులు, వెట్టి కార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులను రక్షించి పునరావాసం కల్పించడంలో పోలీసు, కార్మిక, మహిళా శిశు సంక్షేమ, విద్యా, వైద్య ఆరోగ్య శాఖలు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్ర స్థాయిలో బాల కార్మికులు, వెట్టి కార్మికుల కేసులు లేదా పిల్లలకు సంబంధించిన సమస్యలు గుర్తించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని, రక్షించిన పిల్లలను సురక్షితంగా చూసుకుంటూ అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి మాట్లాడుతూ, రక్షించిన ప్రతి చిన్నారి వివరాలను వెంటనే బాలల సంక్షేమ సమితికి తెలియజేసి, వారి ఆదేశాల మేరకు పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే పిల్లలను తాత్కాలిక సంరక్షణ గృహాల్లో ఉంచాలని, ఇతర రాష్ట్రాలకు చెందిన చిన్నారులను ఆయా రాష్ట్రాల అధికారులతో మాట్లాడి వారి స్వగ్రామాలకు సురక్షితంగా పంపించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల కింద రక్షించిన పిల్లల పునరావాసంపై కూడా ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి మాట్లాడుతూ, పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, ఇరవై నాలుగు గంటల పాటు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత మాట్లాడుతూ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అన్ని డివిజన్లలో చైల్డ్ లైన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను నియమించినట్లు తెలిపారు. పిల్లల రక్షణ, పునరావాసం, చట్టపరమైన ప్రక్రియల అమలులో వారు కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి స్వర్ణకుమారి, కార్మిక శాఖ అధికారులు, విఆర్ బి కోఆర్డినేటర్ రోజా, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ప్రవీణ్ కుమార్, ఏవిఓ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు

-రైతు ఖాతాల్లో జమ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా వానకాలం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.

**వనపర్తి జిల్లాలో మొత్తం**

1 లక్ష 45 వేల 543 మంది రైతులకు రూ.102 కోట్ల 59 లక్షల 46 వేల 419 రూపాయల రైతు భరోసా నిధులను వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులకు సాగు కాలంలో ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వారి అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వనపర్తి జిల్లా రైతుల తరఫున ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం వ్యవసాయ రంగానికి కొత్త ఊపును తీసుకువస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మాజీ ఎం.ఎల్.ఏ. గ్యాదరి కిషోర్ కుమార్ కు వనపర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం



వనపర్తి పట్టణంలో ఒక ప్రైవేటు వేడుకలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జాగృతి కాలేజ్ కరస్పాండెంట్ వినోద్ గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. గ్యాదరి.కిషోర్ కుమార్ వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మార్క్ ఫెడ్ డైరెక్టర్.విజయ్ కుమార్,కౌన్సిలర్.శ్రీకర్ గౌడ్,జిల్లా విద్యార్థి కో ఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్,సయ్యద్. జెమిల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,చిట్యాల.రాము,చంద్రశేఖర్, సోషియల్ మీడియా కార్తీక్,లక్మన్ గౌడ్ బ్రదర్స్, శిరీవాటి.శంకర్ ఉన్నారు.

# పుల్లూరు ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలపై లాక్‌లు తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

బీఎస్పీ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్

సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంకులో మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, పింఛన్ లబ్ధిదారుల ఖాతాలకు లాక్‌లు విధించడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రైతు భరోసా, వడ్ల, ఇతర సంక్షేమ పథకాల నిధులు మరియు పింఛన్ నగదును కూడా ఖాతాల నుంచి తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పుల్లూరు ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ మాట్లాడుతూ, ప్రజల ఖాతాలకు



లాక్‌లు విధించడం వల్ల రైతులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు భరోసా సహా ప్రభుత్వం జమ చేస్తున్న సంక్షేమ నిధులను సైతం పొందలేకపోవడం పేర్కొన్నారు. బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడిన సందర్భంగా, వీలైనంత త్వరగా అన్ని సమస్యలను పరిష్కరించి, అర్హులైన ఖాతాదారుల ఖాతాలపై ఉన్న లాక్‌లను వెంటనే తొలగించాలని, సరైన కారణం లేకుండా ఎవరికి కూడా ఖాతాలపై లాక్‌లు విధించవద్దని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి రాజు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా చరిత్రలో రికార్డు స్థాయి ధాన్యం కొనుగోలు....

- జిల్లాలో జొన్నలు కొనుగోలు చేస్తాం...

- ధాన్యం కొనుగోళ్లలో మీడియా పాత్ర అమోఘం, మీడియా సూచనలు, సలహాలు పాటించాం.....

- జిల్లాలో సంపూర్ణంగా ధాన్యం కొనుగోలు....

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్......

జిల్లాలో సంపూర్ణంగా వరి ధాన్యం కొనుగోలు



విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు విజయవంతం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా చరిత్రలో జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సంపూర్ణంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే 1.08 లాక్స్ మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు పండించారని,జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు. రైతుల అకౌంట్లలో రూ.1005.66 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. 1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసి ఏప్రిల్ 08 న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 27వ తేదికి పూర్తి చేశామన్నారు. జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ -305, ఐకేపీ-185, డీసీఎంఎస్- 43 కేంద్రాల్లో కొనుగోలు జరిపామన్నారు.

**- జొన్నలు కొనుగోలు చేస్తాం.....**

జిల్లాలో జొన్న రైతులు ఎలాంటి ఆందోళన గురి కావద్దని, జొన్నల కొనుగోళ్ల గురించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. శుభ్రంగా ఉన్న జొన్నల్ని కొరడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3609 ముంది రైతుల నుండి 6347 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా సివిల్ సప్లై అధికారి పి .నిత్యానందశీ, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, అధికారులు పాల్గొన్నారు.

# సవాల్ చేసి తోక ముడిచిన కాంగ్రెస్

**అరెస్టును ఖండించిన మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాముని శ్రీనివాస్**



14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన హరీష్ రావుని కాంగ్రెస్ మంత్రులు సవాల్ చేసి చేతగాక తోక ముడుచుకొని పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాముని శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం రోజు పాత్రికేయులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాళ్ల మంత్రులు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కప్పిపుచ్చుకోవడానికి కపట నాటకాలతో దొంగ సవాళ్లతో చర్చలకు రమ్మని సవాలు స్వీకరించి గన్ పార్క్ వద్దకు బయలుదేరిన మాజీ మంత్రి హరీష్ రావు రాకడను చూసిన మంత్రులు జడుసుకొని భయంతో పోలీసుల పురమాయించి గన్ పార్క్ వద్దకు రాకుండా అక్రమంగా అరెస్టు చేయించి పోక ముడుచుకొని పారిపోయిన మంత్రులు అవహేళన మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు అమీలను నెరవేర్చలేక ఇలాంటి దుచ్చెర్లతో ప్రజల దృష్టిని మళ్లించాలని కేసీఆర్ హరీష్ రావుల పైన అవాక్కులు చివాకులు పేరుతో అధికార పదముతో నోటికొచ్చినట్లు కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులు మాట్లాడుతున్నారని నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని తెలంగాణ పోరాట వీరులుగా ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నాం కాబట్టే ఇవ్వాలని సవాళ్లను స్వీకరించి అప్పుల పైన చర్చించడానికి సింహం లాగా హరీష్ రావు బయలుదేరారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కూర మాణిక్య రెడ్డి, ఒగ్గు బాలమల్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాముని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మోసర్ల మధుసూదన్ రెడ్డి, కాల్వ ఎల్లయ్య, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, కింగర్ల సతీష్, పుచ్చకాయల సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ములకల కుంటయ్య, కాసర్ల రాజిరెడ్డి, పోచబోయిన స్వామి, బొల్లం చంద్రం, రాములు గౌడ్, హరీష్, స్వామి, శ్రీనివాస్, పర్శారములు, విద్యాసాగర్ రెడ్డి, నారాయణ తదితరులు ఉన్నారు.

# గురుకొండలో ఉపాధి హామీ పనులపై కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీ

**కూలీలతో ముచ్చటించి పనుల నాణ్యత, వేతనాలు, సౌకర్యాలపై ఆరా**



: దేవరకద్ర మండలం గురుకొండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లిన కలెక్టర్ వారితో నేరుగా మాట్లాడి పనుల తీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఒక్కో గుంతను ఎంత లోతుగా తవ్వుతున్నారో, ఒక్కో కార్మికుడు రోజుకు ఎన్ని గుంతలు పూర్తి చేస్తున్నారో, ఉపాధి పనులు నిరంతరం లభిస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే కూలీలకు వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. ఉపాధి హామీ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు, కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో దేవరకద్ర ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

**పాలమూరు యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం నిరాహార దీక్ష**

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు: గుజ్జ సత్యం, తాయప్ప**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప హెచ్చరించారు. గురువారం పాలమూరు యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధన నిరాహార దీక్ష' లో వారు మాట్లాడారు. గుజ్జ సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యను సామాజిక న్యాయ సాధనంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీలు అమలులో కనిపించడం లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక వేలాది మంది విద్యార్థులు కళాశాలల్లో అవమానాలు ఎదుర్కొంటున్నారని, పరీక్షలకు అనుమతించకపోవడం, సర్టిఫికెట్లు నిలిపివేయడం, చదువు మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టడం ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టుబడని పేర్కొన్నారు. సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకునే ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయకపోవడం విచారకరమన్నారు. పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ నిరాహార దీక్ష రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన ప్రజాస్వామ్య ఉద్యమమని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు చెల్లించే పన్నులతో ప్రభుత్వం నడుస్తున్నప్పుడు విద్యార్థులకు రావాల్సిన రీయింబర్స్‌మెంట్ నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని సుమారు 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.9 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే విద్యార్థుల ఆగ్రహం రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. అదేవిధంగా జీవో నంబర్ 8, 9లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని గుజ్జ సత్యం స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలతో పాటు భవిష్యత్తులో ఆలస్యం జరగకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సాయంత్రం ఎక్స్‌డీఈఓ విజయ్ కుమార్, బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ కుమారస్వామి, బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్, సారంగి లక్ష్మీకాంత్, విజయ్ కుమార్, బుగ్గన రామ్మోహన్, జి. పర్వతాలు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్, స్వేరో అధ్యక్షుడు పవన్, లంబాడి హక్కుల సమితి అధ్యక్షుడు సాయి శేఖర్ తచ్చేర, పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA





## తిరుచ్చి ఉపఎన్నికపై తమిళనాట జోరుగా ప్రచారం

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెడతారా? తిరుచ్చి ఉపఎన్నికలో అధికార పార్టీ తరఫున బరిలో నిలుస్తారా? అనే చర్చలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రచారానికి ప్రధాన కారణం హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తీసుకున్న నిర్ణయమే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. అనంతరం తిరుచ్చి స్థానానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది.మొదట ఈ స్థానంలో రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆయన కూడా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు తిరుచ్చి అభ్యర్థి ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. విజయ్‌కు సన్నిహితురాలిగా పేరున్న త్రిషను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన ఉందా? ఆమె ఉపఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు తమిళ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.





## గ్యాంగ్‌స్టర్‌గా లోకేష్ కనగరాజ్ ఎంట్రీ.. 'డీసీ' రిలీజ్ డేట్ ఫిక్స్

దర్శకుడిగా వరుస బ్లాక్‌బస్టర్‌లతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్ ఇప్పుడు హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'డీసీ (ఙజ)' విడుదల తేదీని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ ఈ సినిమాను ఒకేసారి రిలీజ్ చేయనున్నారు. రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది.

## అదే ప్రశ్న వేసుకుంటా!

కెరీర్ ఆరంభం నుంచి వైవిధ్యమైన కథల్ని ఎంచుకుంటూ ప్రతిభావంతుడైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు సత్యదేవ్. ఆయన నటిస్తున్న పీరియాడిక్ సైకలాజికల్ థ్రిల్లర్ 'రావు బహదూర్' ఈ నెల 3న ప్రేక్షకుల ముందుకురానుంది. అగ్ర హీరో మహేష్‌బాబు ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. వెంకటేష్ మహా దర్శకుడు. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ బుధవారం పాత్రికేయులతో సినిమా విశేషాలను పంచుకున్నారు.ఈ సినిమా మొదలుపెట్టినప్పుడే 'మునుపెన్నడూ చూడని తెలుగు సినిమా' అనే ట్యాగ్‌లైన్ అనుకున్నామని, మహేష్‌బాబు కూడా సినిమా చూసిన తర్వాత అదే ట్యాగ్‌లైన్ చెప్పారని సత్యదేవ్ గుర్తుచేశారు. 'సినిమాలో నా పాత్ర పేరు రామప్ప. నా గత చిత్రాలతో పోల్చితే రెండింతలు ఎక్కువగా ఈ సినిమా కోసం కష్టపడ్డా. హెవీ మేకప్‌తో కూడుకున్న పాత్ర కాబట్టి షూటింగ్‌కు రెడీ కావడానికే చాలా సమయం పట్టేది' అన్నారు సత్యదేవ్.1960-99 మధ్య జరిగే కథ




## అంబ కథతో ఏఐ సినిమా

భారతీయ పురాణ ఇతిహాసం మహాభారతంలోని అంబ పాత్ర స్ఫూర్తితో 'అంబ'హ రివేంజ్' పేరుతో ఓ చిత్రం రాబోతున్నది. కృత్రిమ మేధ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారు. జయవర్ధన్ మడి దర్శకుడు. బుధవారం టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'తెలుగులో తొలిసారి రూపొందిస్తున్న పూర్తి ఏఐ ఆధారిత చిత్రమిది. విజువల్ డిజైన్, క్యారెక్టర్ క్రియేషన్ వంటి అంశాల్లో ఆధునిక ఏఐ సాధనాలను ఉపయోగించబోతున్నాం. తెలుగు సినీరంగంలో ఈ సినిమా ప్రయోగాత్మక అధ్యాయానికి నాంది పలికింది' అన్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు: యోగేంద్ర పొట్లూరి, రాణి మాడిసన్, ఏఐ విజువల్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్: కాలై విజువల్ స్టూడియోస్, దర్శకత్వం: జయవర్ధన్ మడి.

## మెహర్ రమేష్ ఇంట పెళ్లి బాజాలు.. ఘనంగా జరిగిన కుమార్తె మోహన వివాహం

మెగా కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె మోహన వివాహం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కన్వెన్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. తోట చంద్రశేఖర్ కుమారుడు అనిరుధ్‌తో మోహన కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఇటీవల ఐటీసీ కోహినూర్‌లో వీరి నిశ్చితార్థం ఘనంగా నిర్వహించగా, ఇప్పుడు వివాహ వేడుక కూడా అట్టహాసంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు, విక్టరీ వెంకటేష్, దర్శకులు వీవీ వినాయక్, శ్రీను వైట్ల, వీర శంకర్, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు, ఏఎం రత్నం, సి. అశ్వినీదత్, కోన వెంకట్, బీవీఎస్ రవి, నటుడు మురళీమోహన్, యాంకర్ సుమ తదితరులు వేడుకలో సందడి చేశారు.





# మద్దికల్‌లో సమగ్ర భూ సర్వేపై అవగాహన సదస్సు : కలెక్టర్ కుమార్ దీపక్



**భీమారం(అర్జున్ సమాచారం): జూన్ 2**

భీమారం మండలం మద్దికల్ గ్రామంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే అవగాహన సద్దస్సును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో భూముల కొలతలు, హద్దుల గుర్తింపుపై రైతులకు పూర్తి అవగాహన కల్పించేందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మద్దికల్, మరియు ఎల్కేశ్వరం గ్రామంలోని రైతులకు రీ-సర్వే విధానాలపై ఈ సదస్సు ద్వారా రైతుల అపోహలను తొలగించి, భూ రికార్డుల పారదర్శకతకు అధికారులు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమం లో మండల తహశీల్దార్ సదానందం, మద్దికల్ సర్పంచ్ పోతం సమ్మయ్య , మహేశ్వర్ రెడ్డి, గ్రామ జిపిఓ లు, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరామర్శించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ



**అర్జున్ సమాచారం :జగిత్యాల ప్రతినిధి జులై 2::**

జగిత్యాల రూరల్ మండలం మొరపేల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి గారి కంటి శాస్త్ర చికిత్స జరగగా ఈరోజు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ . అనంతరం సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లె గ్రామ బిఆర్ఎస్ నాయకులు సాంబార్ గంగాధర్ గారికి కాలుకు శాస్త్ర చికిత్స జరగగా వారిని హాస్పిటల్లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు అంజన్న రామకిషన్ శేఖర్ రాజి రెడ్డి అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

## అవగాహనా కార్యక్రమం



**అర్జున్ సమాచారం ::జగిత్యాల ప్రతినిధి జులై 2::**

బీర్పూర్ మండల కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి వర్యులు టి జీవన్ రెడ్డి గారు, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ యువజన నాయకులు తాటిపర్తి జఖ రెడ్డి నాయకులు కార్యకర్తలు బూత్ ఎజెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నాయకులు అవగాహన కల్పించారు.

# కవి, గాయకుడు దక్షిణామూర్తికి 'సత్కళాభారతి' పురస్కారం





**మంచిర్యాల జిల్లా ప్రతి నిధి :అర్జున్ సమాచారం, జూలై ,2**

లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ప్రముఖ కవి, గాయకుడు, నటుడు, రాగావధాని పొనకంటి దక్షిణామూర్తికి ప్రతిష్టాత్మక 'సత్కళాభారతి' పురస్కారం లభించింది. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల, టీవీ, సినీ నటులు, దర్శకులు గంజి సత్యనారాయణ 77వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి, తెలుగు వర్సిటీ ఉపకులపతి (వీసీ) కోట్ల హనుమంతరావు, ప్రముఖ నాటక రచయిత డాక్టర్ పురుషోత్తమాచార్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంజి సత్యనారాయణ రంగస్థలం, సంగీతం, సాహిత్యం, కళారంగాలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం పొనకంటి దక్షిణామూర్తిని 'సత్కళాభారతి' పురస్కారంతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో భాగంగా దక్షిణామూర్తి ఆలపించిన ప్రామాణిక పద్యగానం శ్రోతలను ఎంతగానో అలరించింది. అలాగే గంజి సత్యనారాయణ ప్రదర్శించిన 'హరే శ్రీకృష్ణ' ఏకపాత్రాభినయం సదస్యులను మంత్రముగ్ధులను చేసింది. ఈ వేడుకలో కిన్నెర సంస్థ కార్యదర్శి రఘురామ్, పలువురు కళాకారులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

# డ్రైవర్ ఉద్యోగం ఆశ చూపి ఎడారిలో గొర్రెల కాపరి పని

**అర్జున్ సమాచారం :జులై 2జగిత్యాల ప్రతినిధి ::**

### పారిపోయి రియాద్‌కు చేరుకున్నాడు

### బంగ్లాదేశీ టాక్సీ డ్రైవర్ లిఫ్ట్ ఇచ్చి రక్షించాడు

### ఎంబసీ 'వైట్ పాస్ పోర్ట్' జారీ చేసింది

### హురూబ్' (గైర్హాజరు) ఫిర్యాదుతో ట్రావెల్ బ్యాన్

మోసపూరిత రిక్రూట్‌మెంట్‌కు గురై సౌదీ అరేబియా, రియాద్ లో చిక్కుకుపోయిన తన 23 ఏళ్ల కుమారుడు పతాని చింటును రక్షించి స్వదేశానికి తీసుకురావాలని ఆయన తల్లి లక్ష్మి హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట మంగళవారం (30.06.2026) వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్, రిటైర్డ్ ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారి, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' హెల్ప్‌డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి బాధితుడి తల్లికి ధైర్యం చెప్పి తగిన మార్గదర్శనం చేశారు.విషయాన్ని పరిశీలించిన 'సీఎం ప్రజావాణి' ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డి, తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌కు దరఖాస్తును ఎండార్స్ చేశారు. అలాగే సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసి బాధితుడికి సహాయం అందించాలని సూచించారు. సహాయం కోసం గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ను ఆశ్రయించగా, ఆయన విదేశాంగ శాఖకు మెయిల్ చేశారు. బాధితుడి తల్లి లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం, నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ధని గ్రామానికి చెందిన పతాని చింటుకు సౌదీ అరేబియాలో నీటి ట్యాంకర్ డ్రైవర్ ఉద్యోగం కల్పిస్తానని, సౌదీ లోనే నివసించే పక్క గ్రామం




జామ్ కు చెందిన ఓ వ్యక్తి 'వర్క్ అగ్రిమెంట్' పంపించగా, అతని మాటలు నమ్మి రూ.85 వేలు చెల్లించాడు. అయితే ముంబయి లోని ప్రధాన ఏజెంట్ 2025 డిసెంబర్ 11న ప్రయాణానికి ముందు డ్రైవర్ వీసా బదులుగా, పశువుల కాపరి (క్యాటిల్ హెర్డర్) వీసా చేతిలో పెట్టి ఫ్లయిట్ ఎక్కించిన విషయం వెలుగులోకి వచ్చింది.ముంబయి నుంచి సౌదీలోని దమ్మామ్ కు చేరుకున్న అనంతరం చింటును అరబ్ యజమాని ఓ మారుమూల ఎడారి ప్రాంతానికి తరలించి గొర్రెల కాపరిగా పనిచేయించారు. ముందుగా ఇచ్చిన హామీలకు విరుద్ధంగా మోసపూరితంగా వ్యవహరించిన రిక్రూటింగ్ ఏజెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని కోరుతోంది. అలవాటు లేని ఎడారి వాతావరణం, తీవ్ర ప్రతికూల పరిస్థితులు, కఠిన శ్రమను తట్టుకోలేక చింటు సుమారు 15 రోజుల అనంతరం పశువుల పెంపక కేంద్రం (లైవ్‌స్టాక్ ఫార్మ్) నుంచి తప్పించుకుని ప్రధాన రహదారికి చేరుకున్నాడు. అతని దయనీయ పరిస్థితిని గమనించిన బంగ్లాదేశ్‌కు చెందిన ఓ టాక్సీ డ్రైవర్ మానవతా దృక్పథంతో సహాయం అందించాడు. ప్రధాన మార్గాలను తప్పించి సుమారు 800 కిలోమీటర్ల దూరాన్ని దాదాపు 15 గంటలపాటు ప్రయాణించి చింటును సురక్షితంగా రియాద్ నగరానికి చేర్చినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, చింటు ఒరిజినల్ పాస్‌పోర్టు యజమాని వద్దనే ఉండిపోవడంతో, రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం అతనికి 2026 ఏప్రిల్ 13న 'ఎమర్జెన్సీ సర్టిఫికేట్' (వైట్ పాస్‌పోర్టు) జారీ చేసింది. అయితే యజమాని అతనిపై 'హురూబ్' (పని ప్రదేశం నుంచి గైర్హాజరు) కేసు నమోదు చేయడంతో ప్రయాణ నిషేధం (ట్రావెల్ బ్యాన్) అమలులో ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం రియాద్‌లోని తెలంగాణ సామాజిక సేవకులు ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, మిథున సురేష్ ల బృందం చింటుకు మానవతా సహాయాన్ని అందిస్తూ స్వదేశానికి పంపించేందుకు కృషి చేస్తున్నారు.

# బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తామని మోసం

### అమాయకులకు డబ్బు ఆశ చూపి దోపిడీ

### పోలీసుల వేషంలో బెదరించి లూటీలు

### సత్తపల్లి గంగారాం డెకాయిటీ కేసును ఛేదించిన పోలీసులు

### 12 మంది నిందితుల అరెస్ట్..మరో ఇద్దరి కోసం గాలింపు

### దోపిడీదారుల్లో ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్ట్లు గుర్తింపు

**ఖమ్మం,**

బ్లాక్‌మనీని వైట్‌గా మారుస్తామని అమాయకులకు ఆశ చూపించి.. అనంతరం పోలీసుల వేషంలో బెదిరించి నగదు దోచుకున్న ముఠాను సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారంలో జరిగిన సంచలన డెకాయిటీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలోని సత్తుపల్లి పోలీస్ ప్రత్యేక బృందాలు ఈ కేసులో ముమ్మర దర్యాప్తు జరిపి మొత్తం 12 మంది నిందితులను అరెస్ట్ చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే ఈ దోపిడీ ముఠాలో భాగస్వాములు కావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. అరెస్టైన వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించగా, ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఈ కేసులో 14 మంది నిందితుల్లో 12 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. నిందితుల్లో ఓ కానిస్టేబుల్, ఆర్ఎస్సై కూడా ఉన్నట్లు తెలిపారు. ఏసీపీ కథనం ప్రకారం.. గత నెల 25న కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పట్టణ సీఐ టి. శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గంగారం శివారులో నిర్వహిస్తున్న తనిఖీల్లో 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు విషయం తెలిసింది. దర్యాప్తులో ఏలూరు జిల్లా వెంకటాపురానికి చెందిన ఈద చంటిబాబు ఈ ముఠా సూత్రధారిగా గుర్తించారు. అతడు మరో 13 మందితో కలిసి వివిధ సిమ్‌కార్డుల ద్వారా అమాయకులకు ఫోన్ చేసి, తాము రియల్ ఎస్టేట్ వ్యాపారులమని.. తమ వద్ద ఉన్న బ్లాక్‌మనీని వైట్‌మనీగా మార్చుకోవాల్సి ఉందని నమ్మించేవారు. రూ.10 లక్షలు ఇస్తే రూ.40 లక్షలు ఖాతాలో జమ చేస్తామని ఆశ చూపించి బాధితులను నిర్ణయించిన ప్రాంతానికి రప్పించేవారు. బాధితులు నగదు తీసుకొచ్చిన తర్వాత డమ్మీ కరెన్సీ నింపిన బ్యాగును ఇచ్చేవారు. అదే సమయంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ముఠాలోని కొందరు నిజమైన పోలీసులు.. నకిలీ పోలీసులతో అక్కడికి చేరుకుని దాడి చేసేవారు. నకిలీ కరెన్సీ వ్యాపారం చేస్తున్నారంటూ బెదిరించి బాధితుల వద్ద ఉన్న నగదును లాక్కొని పరారయ్యేవారు. ఇదే తరహాలో పలు ప్రాంతాల్లో మోసాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో టీజీఎస్పీ 15వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ ముళ్లగిరి వర్ధన్, ఆర్ఎస్సై బైరా కేశవరావు ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని ఏసీపీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.17.60 లక్షల నగదు, మూడు కార్లు, ఓ స్కూటీ, సెల్‌ఫోన్లు, పోలీసు దుస్తులు, బేడీలు, డమ్మీ కరెన్సీ నోట్ల బండిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. కేసును ఛేదించిన సత్తుపల్లి సీఐ టి. శ్రీహరి ఆధ్వర్యంలోని పోలీసు బృందాన్ని ఏసీపీ అభినందించి రివార్డులు అందజేశారు. ప్రజలు బ్లాక్‌మనీ మార్పిడి పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్, భారీ లాభాల ఆఫర్లను నమ్మవద్దని, అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలపాలని ఇవ్వాలని ఏసీపీ వసుంధర యాదవ్ సూచించారు. ంచలనం రేపిన అసలు పోలీసుల నిర్వాకం

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.